# వార్తా ప్రకటన

08-08-18

మిషన్ భగీరథపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఆర్.డబ్ల్యూ.ఎస్ ( RWS&S) విభాగం సమగ్ర కార్యచరణ రూపొందిస్తోంది. త్వరలోనే అన్ని గ్రామాలకు శుద్ది చేసిన తాగునీరు బల్క్ గా సరాఫరా కాబోతుంది. ఫలితంగా గ్రామాల్లో నీటి వినియోగం పెరుగుతుంది, నీరు వృథా అయ్యే అవకాశం కూడా ఎక్కువ అవుతుంది. ఈ నేపథ్యంలో సురక్షిత తాగునీటి సరాఫరా-సురక్షిత తాగునీటి విధానమే ధ్యేయంగా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను రూపొందించాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ విభాగం నిర్ణయించింది. ప్రఖ్యాత సంస్థలైన న్యాక్ (NAC), సిపార్డ్ (TSIPARD), ఇస్కీ (ESCI), SRC, EPTRI ల భాగస్వామ్యంతో ఆయా కార్యక్రమాలను రూపొందించనుంది.ఎర్రమంజిల్ లోని ఆర్.డబ్ల్యూ.ఎస్ కార్యాలయంలో ఆయా సంస్థల ప్రతినిధులతో ఇవాళ ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి సమావేశం అయ్యారు. అపరిశుభ్ర తాగునీటితో ప్రతీఏటా ప్రజలు ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్, మిషన్ భగీరథను మొదలుపెట్టారని చెప్పారు. ప్రజలందరికి శుద్దిచేసిన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం ఎన్నో వ్యయప్రయాసలకోర్చి పనిచేస్తుందన్నారు. ప్రతీ ఒక్కరు మిషన్ భగీరథ నీటిని సంపూర్ణంగా వినియోగించుకున్నప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్టన్నారు. మిషన్ భగీరథ తాగునీరి సరాఫరా వ్యవస్థ తీరుతో పాటు సురక్షిత తాగునీటి విధానాలపై గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అపరిశుభ్ర తాగునీటితో వచ్చే వ్యాధులు, మిషన్ భగీరథ నీరు శుద్ది అయ్యే విధానం, సురక్షిత తాగునీటి వినియోగం, సంరక్షణ, RO నీటిని తాగడంతో కలిగే దుష్ఫలితాలపై ప్రజలకు తగినంత అవగాహన కల్పించాలన్నారు. ఇందుకోసం గ్రామ స్థాయిలో క్రియాశీలకంగా ఉండే ఆశ వర్కర్లు, స్వయం సహాయక సంఘాలు, గ్రామ తాగునీరు, పారిశుద్ధ్య కమిటీ, వాటర్ మెన్, పంచాయితీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్లకు అవసరమైన శిక్షణ ఇవ్వాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను తమకు అందించాలని ఆయా సంస్థల ప్రతినిధులను ఈ.ఎన్.సి కోరారు. ఈ.ఎన్.సి విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన ఆయా సంస్థల ప్రతినిధులు, మిషన్ భగీరథ లాంటి ప్రతిష్టాత్మక పథకంలో భాగం కావడం తమకు సంతోషమన్నారు. త్వరలోనే ప్రతిపాదనలను సమర్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో RWS&S ప్రభుత్వ సలహాదారులు జ్ఞానేశ్వర్, చీఫ్ ఇంజనీర్లు విజయపాల్ రెడ్డి, వినోభాదేవి, కన్సల్టెంట్లు నర్సింగరావు, నందారావు, మనోహర్ , IEC కన్సల్టెంట్ తరుణ్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ
ఇంటింటికి తాగునీరు, ఇలాలి కష్టాలు తీరు